నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, నవంబర్ 24 : ఆస్మాన్‌ఘడ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతు పనుల కారణంగా సోమవారం వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డివిజన్ డీఈ విష్ణువర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ పల్టన్, 11కేవీ జాఫ్రీ హాస్పిటల్, 11కేవీ కోమటివాడి, 11కేవీ ఈదీ బజార్, 11కేవీ యఖ్రాఫ్‌నగర్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10: 30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 11కేవీ సూప్‌బజార్, 11కేవీ టీబీ హాస్పిటల్, 11కేవీ జ్యోతిబాగ్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2: 30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా ఫీడర్ల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేయాలి

కందుకూరు : ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేయాడానికి కృషి చేయాలని మహాజన్ సోషలిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రావుగాల్ల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగాల్ల ప్రశాంత్ మాదిగలు కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం వారికి నియామకపత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మాదిగలు సంఘటితంగా ఉండాలన్నారు. అనంతరం కార్యవర్గాని ప్రకటించారు. సోషలిస్టు పార్టీ మండల అధ్యక్షుడిగా, గనుగపేట జంగయ్య మాదిగ, ఉపాధ్యక్షులుగా ఆలేటి క్రిష్ణమాదిగ, ప్రధాన కార్యదర్శిగా అందుగుల క్రిష్ణమాదిగ, కోశాధికారిగా జంగయ్యలను ఎన్నుకున్నారు. ఎంఆర్‌పీఎస్ మండల కన్వీనరుగా మల్లెపల్లి క్రిష్ణమాదిగ,కో కన్వీనరుగా, కంచర్ల భాస్కర్ మాదిగ, వత్తుల రాజు మాదిగ, రాము మాదిగ, భాస్కర్ మాదిగలు ఎన్నికైనట్లు వారు ప్రకటించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

సికింద్రాబాద్, నవంబర్ 24: రేపు మధురానగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్ పంపిణీ చేస్తారని ఆయన కార్యాలయ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటలకు పంపిణీ చేస్తారని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మల్లికార్జున భక్తసమాజం

సేవలు అభినందనీయం

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

సీబీఐ కాలనీలో కమ్యూనిటీ హాల్ ప్రారంభం

సీబీఐ కాలనీలో కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి , శివతత్వం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, సతీష్‌కుమార్ గౌడ్ తదితరులు

వనస్థలిపురం, నవంబర్ 24 : ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలతో ఎంతో మందిని ఆదుకుంటున్న శ్రీ మల్లికార్జున భక్తసమాజం సేవలు అభినందనీయమని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. భక్తసమాజం ఆధ్వర్యంలో ప్రచురుంచిన శివతత్వం పుస్తకాన్ని ఆయన ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. యువత భక్తి మార్గం, సన్మార్గంలో నడిపించేందుకు ఇది సరైన మార్గమన్నారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా ముందుకు సాగుతున్న భక్త సమాజం సభ్యులు, అధ్యక్షుడు ముద్దగౌని సతీష్‌కుమార్ గౌడ్‌లను ఆయన అభినందించారు. మాలధారణ చేసుకునే స్వాములకు ఉచితంగా వస్త్రాలు, మాలలు, భోజనం, వసతి కార్యక్రమాలు సమకూరుస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీమల్లికార్జున భక్త సమాజం అధ్యక్షుడు ముద్దగౌని సతీష్‌కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ భవానీ ప్రవీణ్, నరేందర్‌గౌడ్, ప్రవీణ్, నిఖిల్, సంజయ్, సురేష్, హర్షిత్, ఆంజనేయులు, సైదులు, వెంకటరావు, అంజి, శ్రీను, వంకర్, బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీహాల్ ప్రారంభం

బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సీబీఐ కాలనీలో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ప్రతి కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, సతీష్ చౌదరి, పోగుల రాంబాబు, సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్లకు ఆయుష్మాన్ భారత్

సీనియర్ సిటిజన్స్‌కు ఆయుష్మాన్ భారత్ కార్డు కోసం నమోదు చేస్తున్న దృశ్యం

వనస్థలిపురం, నవంబర్ 24 : 70 ఏండ్లు నిండిన సీనియర్ సిటిన్స్‌కు ఆయుష్మాన్ భారత్ కార్డు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని హరిహరపురం కాలనీ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు వి.ఆదికృష్ణమూర్తి మాట్లాడుతూ 70 ఏండ్లు నిండిన వృద్ధులు ఆయుష్మాన్ భారత్ కార్డును పొందేందుకు అర్హులన్నారు. వారి సౌకర్యార్థం హరిహరపురం కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం శిబిరాన్ని ఏర్పాటు చేసిన నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ రాయుడు, ఏవీ రమణ, తొలసన్న, వెంకటేశ్వరరావు, మురళీకృష్ణ, నారాయణరెడ్డి, రవీందర్ కుమార్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

మెహిదీపట్నం, నవంబర్ 24 : రాజకీయ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఆదివారం నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఒవైసీకి వివరించారు.

కనుల పండువగా గణపతి సహస్రాభిషేకం

గణపతి సహస్రాభిషేకం నిర్వహిస్తున్న వేద పండితులు

సైదాబాద్, నవంబర్ 24 : కార్తీక సమారాధనలో భాగంగా 57వ గణపతి సహస్రాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది. ఆదివారం సైదాబాద్ ఎస్బీహెచ్ బ్యాంక్ కాలనీలోని పద్మావతి కల్యాణ మండపంలో మంథని బ్రాహ్మణుల సనాతన ధర్మ పరిరక్షణ , లోక క్షేమం కోసం జంట నగరాలలోని మంథని గ్రామవాసుల ఆత్మీయ సమ్మేళనంలో 57వ గణపతి అథర్వ శీర్ష సహస్రాభిషేకం కనుల పండువగా జరిగింది. గణపతి సహస్రాభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీసూక్త పురుష సూక్త, మాన్యు సూక్త, దేవీ సూక్తములతో గణేష పంచాయతన స్వాములకు అభిషేకం అత్యంత వైదికంగా జరిగింది. మంథని వేద పండితులు మారుపాక రఘు కిషోర్, శేషు, రమేశ్, రంగి సత్యనారాయణ, దామెర సత్యనారాయణ, దేవీ ప్రసాద్, మోహన్ శర్మ మొదలగు వేద పండితులతో అభిషేక కార్యక్రమం కనీవినీ ఎరుగని రీతిలో జరిగింది. 500 మంది మహిళలు లలితా సహస్ర నామ పారాయణంలో పాల్గొని, కార్తీక దీపదానములు ఆద్యంతం వేడుకగా కొనసాగింది. ఇరవై ఏళ్లుగా కొనసాగుతున్న వన సమారాధన కొనసాగించటం జరుగుతుందని, కార్యక్రమానికి హాజరైన వారందరికీ వరహాల రవీంద్ర దంపతులు వస్త్ర, శాఖ , దీప, ఫలదానం చేశారు. గణపతి సహస్రాభిషేకం సమన్వయకర్త వినోద్ కుమార్ మహావాది,మంథని గ్రామానికి చెందిన యువ నాయకులు దుద్దిళ్ల శ్రీనివాస్ బాబు, డాక్టర్ లక్ష్మీదాసు, గ్రామానికి చెందిన అనేక మంది పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

సగరులను ప్రభుత్వం ఆదుకోవాలి

సగర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక వనభోజన మహోత్సవంలో నృత్యాలు చేస్తున్న మహిళలు

బడంగ్‌పేట: మహేశ్వరంలోని శ్రీనగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో రంగారెడ్డి జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు ఆట పాటలతో అలరింప చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సగర సగర సంఘం నాయకులు పరిచయ కార్యక్రమాలు చేసుకున్నారు.ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు సగరులకు అందేవిధంగా చూడాలన్నారు. సగరులను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం నాయకులు సత్యం సాగర్, ఉదయ్ సాగర్, నరేష్ సాగర్, మహేందర్ సాగర్, సతీష్ సాగర్, నారాయణ సాగర్, శ్రీకాంత్ సాగర్, పల్లవి సాగర్, జయమ్మ సాగర్, నారాయణ సాగర్ తదితరులు ఉన్నారు.

పేదింటి ఆడపడుచు పెండ్లికి ఆర్థిక సాయం

పెండ్లి కూతురుకు ఆర్థిక సాయం చేస్తున్న శ్రీనివాస్

కందుకూరు, నవంబర్ 24 : మానవత్వంతో పేదింటి ఆడపడుచు వివాహానికి ఆర్థిక సాయం అంద జేశారు. మండల పరిధిలోని బాచుపల్లి గ్రామానికి చెందిన శ్యామ్–శాంతమ్మ కూతురు మమత వివాహం సందర్భంగా పేద కుటుంబం కావడంతో అదే గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు యాలాల శ్రీనివాస్ పెళ్లి కూతురు ఇంటికెళ్లి పెళ్లి దుస్తులు, రూ, 10వేలను ఆర్థిక సాయం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, పేద కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు.

జలమండలి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

ఎల్బీనగర్ జలమండలి కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఉద్యోగులతో మాట్లాడుతున్న చవ్వ సతీష్

ఆర్కేపురం, నవంబర్ 24 : జలమండలి ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ (బి–2898) ముందు వరుసలో ఉంటుందని తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు చవ్వ సతీష్ కుమార్ అన్నారు. ఎన్టీఆర్‌నగర్ డివిజన్ –10 జలమండలి ఉద్యోగుల ఆహ్వానం మేరకు తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం ఎల్బీనగర్ జలమండలి కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చవ్వ సతీష్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. ఈ ఆత్మీయ సమావేశంలో డివిజన్ –10 జలమండలి ఉద్యోగులంతా రేపు జరగబోయే జలమండలి ఎన్నికల్లో తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ గుర్తు త్రిశూలం కు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ అల్లి శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్రరాజ్, దేవేందర్, ఆనంద్‌రెడ్డి, రాజా, ప్రేమ్ కుమార్, యాదయ్యగుప్తా, సత్యబాబు, లక్ష్మణ్ కుమార్, లక్ష్మణ్ కుమార్‌యాదవ్, శంకర్ ప్రకాష్, తిరుపతి, వినోద్‌గౌడ్, జైశంకర్, విఠల్‌బాబు, సి.రాజు,మహహ్మద్ రఫీక్, నర్సింగ్‌రాజు, శంకర్, సత్యనాయక్‌తో పాటు 130 మంది వర్కర్స్ పాల్గొన్నారు.

రేపు సీపీఐ సమావేశం

ఆర్కేపురం, నవంబర్ 24 : ఈ నెల 26న కొత్తపేటలోని బాబూ జగ్జీవన్ రామ్ భవన్‌లో నిర్వహించనున్న భారత కమ్యూనిస్ట్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్రచారి, నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బీజేఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరవుతున్నట్లు చెప్పారు. డిసెంబర్ 26 – 2024 నాటికి సీపీఐ పార్టీ ఆవిర్భవించి 100 ఏండ్ల సందర్భంగా పార్టీ శ్రేణులు వాడవాడలా శత జయంతి ఉత్సవాలను జరపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో–కన్వీనర్ బాతరాజు నర్సింహ, రాములుగౌడ్, సుధాకర్, సక్రు తదితరులు ఉన్నారు.

'సమగ్ర సర్వేకు సహకరించాలి'

బడంగ్‌పేట, నవంబర్ 24 : మహేశ్వరం నియోజవర్గం పరిధిలో ఉన్న వారు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేకు సంబంధించిన ఎవరైనా కుటుంబ సర్వే నమోదు చేసుకోని వారు, డోర్ లాక్ ఉన్న వారు, మిస్ అయిన వారు ఎన్యూమరేటర్ సిబ్బందికి మీ వివరాలు తెలియజేయాలని బడంగ్‌పేట కమిషనర్ సరస్వతి, మీర్‌పేట కమిషనర్ జ్ఞానేశ్వర్ ,తుక్కుగూడ కమిషనర్ వాణిరెడ్డి, జల్‌పల్లి మున్సిపాలిటీ కమిషన్ వెంకట్‌ట్రామ్‌లు ఆదివారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. తుక్కుగూడలో మిస్ అయిన వారు 90103 14956కు ఫోన్ చేయాలన్నారు. బడంగ్‌పేటలో మిస్ అయిన వారు 98494 52398 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

'మాలల సింహగర్జన'కు భారీగా తరలిరావాలి

చంపాపేట పోచమ్మ గడ్డలో మాలల సింహగర్జన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి బృందం

మహేశ్వరం మండలంలోని మన్‌సాని పల్లి చౌరస్తాలో మాలల సింహగర్జన సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బేర బాలకిషన్

ఎల్బీనగర్, నవంబర్ 24: మాలల సింహగర్జన సభకు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి యాక్షన్ కమిటీ చైర్మన్ మన్నె శ్రీధర్‌రావు, కన్వీనర్ పి. బల్వంత్‌రావు, కో కన్వీనర్ సత్యనారాయణలు పిలుపునిచ్చారు. డిసెంబర్ 1న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని కోరుతూ కొత్తపేట గ్రామంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్శపు శ్రీధర్, రాజేష్, తావుల బాబు, మోరు సురేష్, సామలేటి రమేష్, మోరు పరమేష్, సామలేటి సాయి, కంఠం మహేందర్, తావుల జగన్, రాము, సామలేటి మహేందర్, రాజు, శ్రీనివాస్, దినేష్, రాంబాబు పాల్గొన్నారు.

సింహగర్జనకు సింహాలై రావాలి

మాలల సింహగర్జన సభకు సింహాలై తరలిరావాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజు వస్తాద్ పిలుపునిచ్చారు. చంపాపేట పోచమ్మ గడ్డ బస్తీలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర నాయకులు మద్దెల నర్సింహ, కట్టా వెంకటేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన మాలల ఆత్మీయ సమ్మేళనంలో రాజు వస్తాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పత్తి ప్రవీణ్, షేక్‌పేట్ సత్యనారాయణ, రాజు, మద్దెల రమేష్, సుల ఎల్లేశ్వర్, గౌలీకర్ రాజు, మద్దెల నరేష్, జంగయ్య, రెడ్డిమాల కృష్ణ, నరేష్, పోలుదాస్ లక్ష్మణ్, జిట్టా నర్సింహ, రాజు, ఈగల భాస్కర్, పాశం గోపి, పాశం అరుణ్, చంద్రయ్య, సురేష్, సిద్ధు, శివనాథ్, పోలుదాస్ మధుసూదన్, మేకల కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

మాలల సభను వియజవంతం చేయాలి

మహేశ్వరం: ఎస్సీ వర్గీకరణ చేయడానికి వీలులేదని రాజ్యాంగంలో ఆర్టికల్ 341 చెబుతుంటూ అందుకు విరుద్ధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తే మాలల ఆగ్రహానికి గురికాకతప్పదని తెలంగాణ మాలల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేర బాలకిషన్ హెచ్చరించారు. మహేశ్వరం మండలంలోని మన్‌సాన్‌పల్లి చౌరస్తాలో మాల సంఘాల సమావేశానికి ముఖ్యఅతిథిగా బాలకిషన్ హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలో మాలల జనాభా నిష్పత్తిని తేల్చకుండా ఎస్సీ వర్గీకరణ ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. మాలల సింహగర్జన సభను విజయవంతం చేయడానికి పత్రి పల్లె, బస్తీలను నుంచి లక్షలాదిగా తరలి రావాలని ఆయన పిలుపు నిచ్చారు.

రాజ్యాంగానికి లోబడి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

–జిల్లెలగూడ సమతా భవనంలో మాల ఉద్యోగ సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశంలో తీర్మానం

మాల ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రతినిధులు

బడంగ్‌పేట, నవంబర్ 24: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడలో ఉన్న సమత భవన్‌లో మాల ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ, భవిష్యత్ కార్యాచరణపై సంఘాల నాయకులు పలు తీర్మానాలు చేశారు. ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ అంశాలను పారదర్శకంగా పరిశీలించాలి. ఏది చేసినా రాజ్యాంగానికి లోబడి చేయాలని నిర్ణయించారు. ఎస్సీలలో ఎవరి జనాభా ఎంత ఉందో ప్రభుత్వం ముందే ప్రకటించాలన్నారు. జనగణన చేయవలసిన అవసరం ఉంది. ఎస్సీల ఉపకులల జాబితా చాలా వరకు తెలియడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న కులాలు తెలంగాణ రాష్ట్రంలో లేవన్నారు. లేనికులలాకు రిజర్వేషన్లు ఇస్తే ఆ రిజర్వేషన్లు ఎవరికి చెందాలన్నారు. విధి విధానాలు సక్రమంగా అధ్యాయనం చేయకుండనే వర్గీకరణ చేయాలన్న అంత ఆతృత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎందుకన్నారు. ఉద్యోగ సంఘాలు నిర్వహించిన సమావేశానికి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ బేర బాల కిషన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత రిటైట్ ఉద్యోగి, న్యాయవాది జి రాజేశ్వర్ రావు, ఉద్యోగ సంఘాల నాయకులు ఈ పరమేష్, జె ఆంజనేయులు, వెంకటస్వామి, డి రాములు, ఎ మహేశ్వర్, పి నర్సింహ, మల్లేష్, మల్లికార్జున్, ఎం విష్ణు మూర్తి, కె శ్రీనివాస్, ఎం రామస్వామి, వి రాములు, వెంకటేశం తదితరులు ఉన్నారు.

ఇండోర్ స్టేడియంలో

వసతుల కల్పనకు కృషి

ఉప్పల్, నవంబర్ 24 : ఇండోర్ స్టేడియంలో వసతుల కల్పనకు తమవంతు తోడ్పాటు అందిస్తామని జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్ యాదగిరిరావు అన్నారు. ఉప్పల్‌లోని ఇండోర్ స్టేడియాన్ని ఆదివారం పలువురు క్రీడాకారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండోర్ స్టేడియాన్ని పరిశీలించి, సమస్యలను తెలుసుకున్నారు. అదే విధంగా ఉప్పల్ స్టేడియంలోని ఓపెన్ జిమ్‌ను పరిశీలించి, వాకర్స్ నుంచి సమస్యలు తెలుసుకున్నారు. క్రీడకారుడు వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియం సమస్యలపై కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ దృష్టికి తీసుకువెళ్లారు.

ఈ మేరకు కార్పొరేటర్ స్పందించి, సమస్యలను జీహెచ్‌ఎంసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈమేరకు వారు పర్యటించి, సమస్యలు పరిష్కరించేవిధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సూపర్‌వైజర్ వెంకట్‌రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల నృత్యం : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణిస్తే మేధస్సుతో పాటు చదువుల్లో బాగా రాణించగలుగుతారని స్లేట్ స్కూల్ డైరెక్టర్ వాసిరెడ్డి అమర్‌నాథ్, ప్రిన్సిపాల్ సీమాజైన్ అన్నారు. ఆదివారం స్లేట్ స్కూల్ (హిమాయత్‌నగర్) 7వ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన స్లేట్ స్కూల్ డైరెక్టర్ వాసిరెడ్డి అమర్‌నాథ్, ప్రిన్సిపాల్ సీమా జైన్‌లు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేశారు. అనంతరం , విద్యార్థుల సాంస్కృతిక నృత్య కార్యక్రమాలను ప్రారంభించారు.
– రవీంద్రభారతి, నవంబర్ 24:

అన్నప్రసాద భవనం ప్రారంభం

బోడుప్పల్, నవంబర్24: బోడుప్పల్ మాతానిమిషాంబికా దేవి అన్నదాన భవనాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉంద ని స్థానిక మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. రాష్ట్ర నకాష సంఘం ఆధ్వర్యంలో మాతానిమిషాంభికా దేవి ఆలయంలో ప్రతిరోజు జరిగే నిత్యకైంకర్యము లు అంగరంగ వైభవంగా జరుగుతాయన్నారు. అనంతరం ఈటల జమున రాజేందర్, బీజేపీ జిల్లా నాయకులు విక్రమ్‌గౌడ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, కార్యక్రమంలో నిమిషాంభిక ఆలయ చైర్మన్ వినోద్‌కుమార్, ట్రస్ట్ నిర్వాహకులు అశోక్‌కుమార్, రమేష్, శ్రీనివాస్‌రావు ట్రస్ట్ ధర్మకర్తలు, ఉన్నారు.

'ఉద్యమకారులకు న్యాయం చేయాలి'

మల్కాజిగిరి, నవంబర్ 24: ఉద్యమకారులకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఉద్యమకారుల ఫోరం చైర్మన్ శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మచ్చబొల్లారం సంజీవరెడ్డి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారులకు ప్రత్యేక బోర్డును ఏర్పాటుచేసి ఒక్కొక్కరికి 250గజాల స్థలాన్ని కేటాయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫోరం ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, కృష్ణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా నా క్లయింట్ బండారి శ్రీకాంత్ తండ్రి బి.అశోక్, నివాసం: ఇం.నెం. 4-8-44/20, వీరభద్రనగర్, హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా వారు బాగ్ హయత్‌నగర్ గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా వద్దగల సర్వే నెం. 127 & 128 లోని 200 చ.గజాలు విస్తీర్ణం, ఖాళీ ప్లాట్ నెం. 18 దక్షిణ భాగంను శ్రీమతి జి. సంధ్యారాణి తండ్రి స్వర్గీయ గంటి వీరయ్య భర్త కంది ప్రవీణ్ కుమార్, నివాసం: ఇం.నెం. 14-90, ప్లాట్ నెం. 101, పి & టి కాలనీ, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ వారు కొనుగోలు చేయదలిచారు. ఎవరేని వ్యక్తి/ సంస్థ/ బ్యాంక్ సదరు ప్లాట్‌పై ఏదేని క్లైయిమ్, హక్కు లేదా అభ్యంతరం కలిగి ఉన్నచో డాక్యుమెంటరీ రుజువుతో 10 రోజులలోగా నన్ను సంప్రదించగలరు. ఎలాంటి అభ్యంతరం అందనిచో నా క్లయింట్లు తదుపరిగా ముందుకు సాగుతారు మరియు సదరు ప్లాట్ యజమానిచే రిజిస్టర్ చేయబడును. ఆ తర్వాత ఎలాంటి క్లైయిమ్‌లు అనుమతించబడవు.

సం/– M/s. హేమంత ప్రవీన్ కుమార్
అడ్వకేట్ & అసోసియేట్స్,
ప్లాట్ నం. 71, రాఘవేంద్రనగర్,
హయత్‌నగర్, హైదరాబాద్.
ఫోన్: 9396489059, 9848191434